# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక






సంపుటి : 01 | సంచిక : 91 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 28 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4




# ‘రియల్’ మోసం

- ఫెయిర్ మౌంట్ బిల్డర్స్ రూ.8.15 కోట్ల మోసం
- సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసుల కేసు నమోదు
- భాగస్వాములపై చీటింగ్, నమ్మకద్రోహం ఆరోపణలు

2 లో



# కొలువుదీరిన పురపాలకం

- బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బాలమణి
- శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల, ఎమ్మెల్యే పల్లా

జనగామ మున్సిపాలిటీ నూతక పాలకవర్గం కొలువుదీరింది. శుక్రవారం నూతన చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. బాణాపురం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచారి సిద్ధాంతి మంత్రోచ్ఛరణల మధ్య ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో ఆమె కుర్చీలో కూర్చుని తొలి సంతకం చేశారు.


3 లో






# రియల్ మోసం

- ఫెయిర్ మౌంట్ బిల్డర్స్ రూ.8.15 కోట్ల మోసం
- సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసుల కేసు నమోదు
- భాగస్వాములపై చీటింగ్, నమ్మకద్రోహం ఆరోపణలు



హైదరాబాద్, మన చౌరాస్తా : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (EOW) పోలీసులు ఫెయిర్‌మౌంట్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్‌పై రూ.8.15 కోట్ల రియల్ ఎస్టేట్ మోసం కేసు నమోదు చేశారు. కొంపల్లి ప్రాంతానికి చెందిన కేఆర్ కుమార్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. రామంతాపూర్ గ్రామం, శంకర్‌పల్లి మండలం పరిధిలో సర్వే నం.54(ఈ)లో ఉన్న 3 ఎకరాలు 35 గుంటల భూమిని ఫెయిర్‌మౌంట్ సంస్థ కొనుగోలు చేయడానికి 2024 జనవరి 6న రూ.9.68 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో రూ.1.53 కోట్లు నగదుగా చెల్లించి, రూ.6.50 కోట్లు కొంపల్లిలోని "ఫెయిర్‌మౌంట్ స్క్వేర్", "ఫెయిర్‌మౌంట్ మిడ్‌టౌన్" ప్రాజెక్టుల్లో కమర్షియల్ యూనిట్లు కేటాయించడం ద్వారా సర్దుబాటు చేయాలని, మిగిలిన రూ.1.65 కోట్లు రెండు నెలల్లో చెల్లించాలని అంగీకరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం 2024 ఫిబ్రవరి 1న రిజిస్ట్రేషన్ జరిపి భూమి యాజమాన్యాన్ని ఫెయిర్‌మౌంట్ సంస్థకు బదిలీ చేశారని తెలిపారు. అయితే ఒప్పందం ప్రకారం కమర్షియల్ షాపులను రిజిస్టర్ చేయకపోవడంతో పాటు మిగిలిన బకాయిలను చెల్లించలేదని ఆరోపించారు. పలుమార్లు అడిగినా వివిధ కారణాలు చెబుతూ తప్పించుకున్నారని, 20 నెలలు గడిచినా హామీలు నిలబెట్టుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా, సంస్థ తరఫున ఒప్పందాలపై సంతకాలు చేసిన వ్యక్తులకు అధికారమేలేదని, కొంతమంది సంతకాలు నకిలీగా ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఒప్పందాలను ఉల్లంఘించి మూడో వ్యక్తుల పేర్లపై కమర్షియల్ యూనిట్లకు అగ్రిమెంట్లు చేసారని కూడా ఆరోపించారు. కార్యాలయానికి వెళ్లినప్పుడు బెదిరింపులకు గురిచేసినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఈ మేరకు సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు 28 012026న క్రైం నం.4/2026గా కేసు నమోదు చేసి, భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 318(4), 316(2), 338, 340(2) r/w 3(5) కింద విచారణ ప్రారంభించారు. ఈ కేసులో ఫెయిర్‌మౌంట్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ భాగస్వాములు షహజిమ్ హమీద్, సర్ఫరాజ్ హుస్సేన్ అలీ లఖానీ, సాహిల్ నూరాని, ఫరీద్ గిలానీ తదితరులపై ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## ఏకశిలా పబ్లిక్ స్కూల్లో ఘనంగా రోబో ఎగ్జిబిషన్

**జనగామ, పాలకుర్తి వాణి :** శుక్రవారం రోజున ఏకశిలా పబ్లిక్ స్కూల్ లో ROBO GENESIS 2026 కార్యక్రమం చాలా అద్భుతంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ రోబో ఎగ్జిబిషన్ లో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలు ప్రతి నిత్యం సైన్సును నేర్చుకోవడమే కాకుండా నిత్య జీవితంలో ఆచరించాలని తాము చదువుకున్న పాఠశాలకు ముఖ్య అతిథిగా వచ్చేంత గొప్ప వాళ్ళుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సెల్ ఫోన్ వాడకంపై దృష్టి పెట్టకుండా పుస్తకాల మీద శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ లవ కుమార్ రెడ్డి, ప్రముఖ పాత్రికేయులు కన్న పరశురాములు, ట్రస్మా అధ్యక్షులు వెంకట రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, ROBO GENESIS కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు.



## విద్యుత్, విత్తన చట్టాలు

# రైతాంగానికి ముప్పు

- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగారెడ్డి



**పాలకుర్తి, మన చౌరాస్తా :** అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశనికి తీవ్ర హాని చేస్తుందని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేతకానితనం వల్ల దేశ మార్కెట్ను కబలించేందుకు అమెరికా ప్రయత్నిస్తుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం జనగాం జిల్లా మూడో మహాసభలు శ్రీసోమేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా రాపర్తి సోమయ్య, మాచర్ల సారయ్య, రామావత్ మిట్యా నాయక్, బచ్చు శ్రీలత అధ్యక్షత వహించారు. జంగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం రైతాంగ ప్రయోజనాలను అమరికకు తాకట్టు పెట్టిందని విమర్శించారు. విత్తన చట్టం విషయంలో అమెరికాతో లాలూచీ పడటం సిగ్గుచేటు అన్నారు. ప్రపంచాన్ని ట్రంప్ బెదిస్తున్నాడని, భారత్పై ఆంక్షలు విధిస్తున్నాడని, అమెరికా ఉత్పత్తులను ఇక్కడ అడ్డుకున్నందుకు 25% జరిమాన వేశాడని, మనం అక్కడ వస్తువులు అమ్ముకోవాలంటే మరో 25% సుంకాల విధిస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి మదర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సోమసత్యం, రైతు సంఘం నాయకులు బెల్లంకొండ వెంకటేష్, నక్క యాకయ్య, పయ్యావుల బిక్షపతి * తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో గురువారం అంగడి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈనెల 5వ తేదీన వారాంతపు సంత ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ మాచర్ల స్వరూప, పాలకవర్గ సభ్యులు తెలిపారు. కూరగాయలు, చాపలు, కిరాణా సరుకులు, బట్టలు వంటి ప్రజల నిత్యవసర వస్తువుల కొనుగోలు కొరకు అంగడి ప్రారంభిస్తున్నట్టు ఆమె అన్నారు.ఈ సదవకాశాన్ని గూడూరు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగపరచుకోగలరని తెలిపారు.ఈ అంగడి లో కొనుగోలుదారులు, అమ్మకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ




**పాలకుర్తి, మన చౌరాస్తా :** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్, వనిత గార్ల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎండ తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటూ తూపుదు బండ్లపై వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో గొడుగులను అందజేశారు. ప్రస్తుత వేడిగాలులు ఎండ తీవ్రతను తట్టుకునే విధంగా నాణ్యమైన గొడుగులను పంపిణీ చేయడం ద్వారా చిన్న వ్యాపారులకు కొంతమేర రక్షణ కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా సేవా దృక్పథంతో సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవాలనే లయన్స్ క్లబ్ లక్ష్యాన్ని మరోసారి చాటిచెప్పింది. సేవా కార్యక్రమాల విషయంలో ఎప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమ రంగాల్లో నిరంతరం సేవలందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తోంది. అవసరమైన ప్రతి సందర్భంలో స్పందిస్తూ ప్రజల మధ్య విశ్వాసాన్ని సంపాదించుకుంది.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, కోశాధికారి పబ్బా సంతోష్, పీజడ్సీ నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, నాగమల్ల సోమన్న, అబ్బాస్ అలీ, పన్నీరు సారంగపాణి, రాపాక ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# కొలువుదీరిన కొత్త పుర‘పాలకం’

- బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బాలమణి
- శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల, ఎమ్మెల్యే పల్లా

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ నూతక పాలకవర్గం కొలువుదీరింది. శుక్రవారం నూతన చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. బాణాపురం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచారి సిద్ధాంతి మంత్రోచ్ఛరణల మధ్య ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో ఆమె కుర్చీలో కూర్చుని తొలి సంతకం చేశారు. అనంతరం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని నూతన చైర్‌పర్సన్ బాలమణితో పాటు వైస్ చైర్మన్ భూష పర్వతాలును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## కలిసి పనిచేయాలి : ఎమ్మెల్యే

జనగామ పట్టణ అభివృద్ధి పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు. ఎన్నికల సమయంలో నేతలు పార్టీలుగా ఉండాలని.. ఎన్నికలు పూర్తయ్యాయి.. ఇక అందరు కలిసి పనిచేసి జనగామను అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి తీసుకు రావాల్సిన నిధుల కోసం మంత్రులు, ప్రభుత్వంతో ఏ పోరాటానికైనా తాను సిద్ధమే అని ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.









# కల్లుగీత కార్మికులకు
# కాటమయ్య కిట్లు పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు వారి కుటుంబాలకు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి ఎంపీతో పాటు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గౌడన్నలు ఉత్పత్తి చేసే కల్లు, నీరతో పాటు 80 రకాల ఉత్పత్తులను తయారు చేయవచ్చని, కేరళలో ఈ ఉత్పత్తులు పెద్ద ఎత్తున విక్రయాలు చేస్తున్నారన్నారు. పారిశ్రామికవేత్తలు ఏర్పాటు చేసే పరిశ్రమల్లో గౌడ సంఘాలు కూడా పాలు పంచుకోవాలని అన్నారు. తాటి చెట్లు ఎక్కేటప్పుడు కిట్లను తప్పనిసరిగా వాడాలని సూచించారు. కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్ను సిద్ధం చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని అన్నారు.



# జర్నలిస్ట్ ఆంజనేయులను
# పరామర్శించిన ఎంపీ చామల

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల లింగాలగణపురం మండలం వడిచర్ల-కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులును శుక్రవారం ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డి పరామర్శించారు జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌కే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



# wanted

## విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

**manachourasta@gmail.com**

**8555800812** **9676400812**

Printed and Published by UPPALANCHI POORNIMA on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : UPPALANCHI NARENDER. Ph : 8555800812, RNI : TGTEL/25/A4350